పెళ్ళిచూపులు
శ్రీపతి పూర్ణప్రసాద్

"వసంతమ్మగారూ! విశాలమ్మగారిని పెళ్ళోరు చూడ్డానికి వస్తున్నారంట. అమ్మగారు మిమ్మల్ని ఓసారి అర్జెంటుగా రమ్మంటుండారు."

పనిమనిషి రావి కేకతో చేతిలో పుస్తకం వదిలేసి యివతలకు వచ్చింది వసంత.

"ఎప్పుడొస్తున్నారే రావీ?"

"ఇయ్యాలేనండి. సందేళకి దిగుతారంట."

"విశాల ఏంచేస్తోంది?"

"ఏటి సేత్తారండి? అమ్మగారితో వాదులాడుతా కూసున్నారండి. ఆయమ్మ, సెప్పిన మాటలయిన రండసలు. మీరు సెబితే యింటారని ఉన్నఫళంగా పిల్చుకురమ్మనారండి మా అమ్మగోరు."

"నే వస్తున్నాన్లేవే. నువ్వెళ్ళు." రావి మాటలకు నవ్వుకుంటూ అంది వసంత.

"విశాల చిన్నప్పటినుంచీ ఒక్కలా ఉంది. చిలిపితనం, పెంకితనం ఎక్కువ దానికి. అదంటే ప్రాణం వాళ్ళ అమ్మగారికి.

చిన్నతనపు రోజులన్నీ గుర్తుకొచ్చాయి వసంతకి. విశాల, పద్మ, తనూ, ఒకటి, రెండేళ్ళ తేడా వయస్సుల్లో. విశాల చిలిపిగా ఎంత అల్లరి చేసేదో, పద్మ అంత ముభావంగా,గంభీరంగాఉండేది ఎప్పుడూ. నిండుకుండ తొణకదు.

విశాల గలగలా పారే సెలయేరయితే, పద్మ నిండుగా ప్రవహించే ప్రవాహం.

"మీ ముగ్గురికి ఇంత పొత్తు ఎలా కలిసిందర్రా" అనే వారందరూ. అప్పుడే తన పెళ్ళయి పదేళ్లవుతోంది. విశాలా, పద్మా అదృష్టవంతులు. పద్మ యూనివర్శిటీలో ఆనర్సు చదువుతోంది. విశాల డిగ్రీ కోర్సయినా పూర్తిచేసింది. తనచదువు స్కూల్ ఫైనల్‌తోనే పూర్తయింది అతి కష్టంమీద.

బామ్మ పట్టుదలతో పన్నెండేళ్ల వయస్సులోనే తన పెళ్లయి పోయింది ఆనందరావుతో.

అమ్మను చూసిపోదామని పుట్టింటికి వచ్చిన వసంతకు ఆనందరావు కళ్లలో మెదిలాడు. అతను చూడటానికి వచ్చిన రోజు తనకింకా బాగా జ్ఞాపకం ంది.

"పెళ్లి చూపుల ఘట్టంతో మొదలవుతుంది ఆడపిల్లల బ్రతుకుల్లో మొదటి మలుపు. అది ఒక విషమ పరీక్ష వాళ్ల పాలిట" అనుకుంది వసంత.

"చిన్నతనపు ఛాయలు విడిపోని అమాయకపు రోజుల్లో ఒకే ఒక పెళ్లికొడుకు తనని చూడటం, పెళ్లవటం జరిగిపోయింది.

వసంత, మనసులో జ్ఞాపకాల పుటలు వెనక్కి తెరచుకున్నాయి.

'అమ్మాయీ! ఓ..... వసూ! ఎక్కడికీ వెళ్లకు, చప్పున మొహం కడుక్కుని రా, జడవేస్తాను."

అమ్మ కేక, లోపల్నించి గట్టిగా విన్పించింది అప్పుడే స్కూల్ నుంచి వచ్చిన వసంత చేతిలో పుస్తకాలు విసుగ్గా అలమైరాలో పడేసి స్నానాల గదికి దారితీసింది. చిర చిరలాడుతూ. "పుస్తకాలు యింట్లో పడేసి ఆడుకోటానికి వస్తానని "విశాల, పద్మా వాళ్లకు మాట యిచ్చింది తను. తనకోసం ఎదురుచూస్తూ ఉంటారు వాళ్లు. అమ్మ ఎప్పుడూ ఇంతే. ఏదో ఒకటి ఘోరమా యిస్తుంది. యివ్వాళ మీనాక్షినీ, శాంతినీ దొంగని చెయ్యాలని ఎంతనుకుందో! ఆ మీనాక్షి మరీ నాలుగు రోజుల్నుంచీ తప్పించుకు తిరుగుతోంది. దొంగవకుండా!"

పరికిణీతో మొహం తుడుచుకుని వెళ్లి అమ్మ ముందు కూర్చుంది అమ్మలు జడకు.

"తొందరగా జడవెయ్యవే అమ్మా. నేను ఆడుకుందుకు వెళ్ళాలి. శాంతా వాళ్ళంతా అప్పుడే చేరుకుని ఉంటారు."

"యివ్వాళ ఒద్దు అమ్మాయీ మనింటికి చుట్టాలు వస్తారిప్పుడు. నువ్వెక్కడికి వెళ్ల కూడదు." దువ్వెనతో పాపిడి సరిచేస్తూ అంది అమ్మ.

అమ్మ మాటకు తిరుగుండదని తెలుసు వసంతకు.

"అయినా చుట్టాలు రావటానికి, తను ఆడుకుందుకు సంబంధం ఏమిటో! ఆ, వచ్చే చుట్టాలు తనతో ఏం మాట్లాడతారు. అమ్మా—నాన్నగారూ అన్నయ్య యింతమంది ఉండగా తనతోనే పనేమిటి వాళ్లకి. అయినా వేళా, పాళా లేకుండా యిప్పుడే రావాలా వాళ్ళు?" విసుక్కుంది వసంత.

"ఈ పాటికి విశాలా వాళ్లంతా మీనాక్షి వాళ్ల దొడ్లో మామిడిచెట్టు క్రింద ఆడుతూ ఉంటారు. దొంగ ఎవరయారో! దొంగకు చిక్కకుండా చెట్లు చాటునుంచి పరుగులు పెడుతుంటే ఎంత సరదాగా ఉంటుంది!"

"నల్ల ట్రంకులో ఉన్న పెద్దంచు కంచిపట్టు పరికిణీ, నీలి రంగు జాకెట్టూ వేసుకుని, లేత గులాబి రంగు సిల్కు పావడా వేసుకో."

కొత్త రిబ్బను జడ చివర ముడేస్తూ అంది అమ్మ.

"ఎప్పుడో పండగలకేగాని వేసుకోనివ్వని పట్టు పరికిణీ చుట్టాలు వచ్చినంత మాత్రాన వేసుమంటుంది అమ్మ ఎందుకో. యిప్పుడా పట్టు పరికిణీ వేసుకోకపోతే ఏం?"

విసుక్కుంటూనే కట్టుకుంది వసంత.

"అమ్మా......ఒక్కసారి పరిగెట్టుకుంటూ వెళ్లి వస్తానే విశాలా వాళ్ళింటికి"

బుగ్గల్ని చేతుల్లోకి తీసుకుని బొట్టు సరి చేస్తున్న అమ్మ చురుగ్గా చూసింది వసంత కళ్ళల్లోకి కోపంగా.

కళ్ళల్లో నీళ్లు నిలిచాయి వసంతకు

"యిల్లారా తల్లీ....మాట". వరండాలో మంచం మీద పడుకున్న బామ్మ పిలుపు వినిపించింది.

"నాతల్లి కదూ! యివాళ ఒక్క రోజు యింట్లో ఉండమ్మా. ఆ అబ్బాయి చూడటానికి వస్తున్నాడా మరి. అలా వెళ్ళి పోకూడదు తల్లీ." తన మెళ్లో, ఉన్న బంగారు గొలుసు వసంత మెళ్లోవేస్తూ అంది బామ్మ.

వసంతకి ఆశ్చర్యం వేసింది. "ఎవరో అబ్బాయి తనని చూడటానికి రావటం ఏమిటీ! ఎందుకు చూడటం!?"

వసంత మొహంలో మారుతున్న రంగుల్ని చూసి లోలోపలే నవ్వుకుంది బామ్మ.

"ఎవరు బామ్మా? రావటం. ఏ అబ్బాయి మాట నువ్వు చెప్పేది?!"

"పెళ్లివారు తల్లీ...నిన్ను చూడటానికి వస్తున్నారు. ఈ ఒక్క రోజూ అమ్మని విసిగించక యింట్లో ఉండమ్మా. వాళ్ళు యింకో గంటలో వస్తారట." వసంతకి నచ్చ చెప్తూ అంది బామ్మ.

"ఏమిటీ పెళ్లివారా! వస్తారంట. తనకి అప్పుడే పెళ్ళేమిటి!" వసంత గుండెలు దడ దడలాడాయి.

"బామ్మా....నాకేమిటో భయంగా ఉంది."

"పిచ్చి పిల్లా...భయందేనికమ్మా. ఆడపిల్లయి పుట్టాక పెళ్లి, అత్తవారింటికి వెళ్లటం, బాధ్యతయూ . .... ఏవీ తప్పవు తల్లీ. అందుకే అంటారు 'ఆడపిల్లయి పుట్టేకంటే అడవిలో మ్రానై పుడితే మేలు' అని. ఎన్నేళ్ళు పెంచితేనేం ఒకయ్య చేతిలో పెట్టేదాకా తల్లితండ్రుల భారం తగ్గదు కదా తల్లీ. అక్క వెళ్లతే, మీ బావతో. పెళ్ళయిం తర్వాత రేపు నీవు అంతే."

ఒళ్లో దూరి పడుకున్న వసంత తల నిముర్తూ బుజ్జగించింది బామ్మ.

బామ్మ దగ్గర్నుంచి లేచి దొడ్లో జాజి పందిరి క్రింద ఉన్న పట్టె మంచం మీద పడుకుని ఆలోచనల్లో మునిగిపోయింది వసంత.

"విశాలా, పద్మా వాళ్లెవరికీ అవని పెళ్లి తనకెందుకు అప్పుడే. వాళ్లందరి కంటే పెద్దదై పోతుందప్పుడు. తనొక్కతే విడిగా అయినట్లు పిస్తుంది. అక్కయ్య సంగతేమైంది! పెళ్లవగానే చదువు మాన్పించేశారు. బామ్మ, అమ్మా కలిసి తప్పమ్మా పెళ్లయిన పిల్లలు, అలా పదిమందిలో తిరక్కూడదు" అంటూ "చదువుకుంటా అని గోల పెట్టే అక్క నోరు నొక్కేసారు. ఆడుకుందుకు వెడ్తే "పెళ్ళయిన పిల్లలు అలా గంతులు పెట్టచ్చా?" అంటూ గదిమే వారు. ఏడాదయినా తిరక్కుండా బావ, అక్కని తీసుకెళ్లటానికి వచ్చి 'ససేమిరా' పంపితీరాలని కూర్చున్నాడు. అక్కయ్య ఎంత ఏడ్చిందనీ వెళ్లిపోతూ! "పెళ్లయిం తర్వాత ఒకింటికి వెళ్లక తప్పదమ్మా "ఆడ పిల్ల అల్లా కంట తడి పెట్టరాదు" అంటూ ఓదార్చింది బామ్మ. తనకీ పెళ్లయితే అలాగే వీళ్లందర్నీ వదిలి వెళ్లి పోవాలి కాబోలు! అమ్మో! బామ్మ పక్కలో పడుకోకపోతే తనకి ఒక్కనాటికీ నిద్దరే పట్టదు. విశాల, పద్మా, అమ్మా నాన్నగారూ.... వాళ్లంతా కన్పించకపోతే తనుండగలదా! ఉహూ......ఏమైనా సరే. పెళ్లి చేసుకోకూడదసలు.........."

చల్లగాలికి ఎప్పుడు నిద్ర పట్టిందో తెలియదు వసంతకి.

"అమ్మలూ... .వోసేవ్...... వో వసంతా. లేమ్మా వాళ్లొచ్చేశారు. త్వరగాలే."

వసంతకు ఒక్కసారి నిద్రలో కూరుకు పోతున్న కళ్లను బరువుగా తెరచి మళ్లీ మూసుకుని ఒత్తిగిలి పడుకుంది. విదియనాటి వెన్నెల జాజి పందిరి క్రింద నుంచి వసంత చెంపల్ని మృదువుగా తాకి మెడమీది నుంచి పాల నురగలా జారుతోంది. సన్నటి గాలి ముంగుర్లతో ఆడుకుంటుంటే, పట్టుపావడాలో పాలరాతి బొమ్మలా మెరిసిపోతూ అమాయకంగా, నిద్రపోతున్న వసంతని తృప్తిగా చూసుకుంది అమ్మ ఒక్క క్షణం.

" నా చిట్టి తల్లి బంగారపు బొమ్మ." అనుకుంది ఒక్కసారి.

"లేమ్మా! వసూ. వాళ్లొచ్చారు. ఎటుగాని యీ నిద్రేమిటే తల్లీ యింకా ఎనిమిది గంటలు అయినా కాలేదు."

నిద్రలో వసంతను లేపాల్ని వచ్చినందుకు

4వ పేజీ చూడండి

పెళ్ళి చూపులు

29వ పేజీ తరువాయి

బాధపడుతూనే, బద్ధకంగా ఆవలిస్తూ లేచి కూర్చున్న వసంతని గుండెలకు అదుముకుంటూ నడిపించుకు వెళ్లింది. అమ్మ.

"ఎందుకే అమ్మా! యిప్పుడు లేవడం. నిద్ర వస్తోందే." కళ్లు మూసుకుని నడుస్తూ అంది.

"పెళ్లివారొచ్చేశారు తల్లీ. మెలుకువ తెచ్చుకో మరి." బుజ్జగింపుగా అంది అమ్మ.

"అబ్బ......నాకు పెళ్ళొద్దే ఇప్పుడు......" నిద్రలో వలవరింతలా అంది వసంత.

"ఛీ! ఏం మాటలవి? నీళ్లతో ఆ నిద్రకళ్ళు తుడుచుకుని హాల్లోకి వెళ్లి కూర్చో. నేనిప్పుడే వస్తా."

స్నానాల గది ముందు వదిలేసి అమ్మ వంటింట్లోకి దారితీసింది.

అప్పటికి పూర్తిగా మెలుకువ తెచ్చుకుంది వసంత. నీళ్లతో కళ్లు తుడుచుకుని తలుపు చాటు నుంచి హాల్లోకి తొంగి చూసింది. మెర్క్యురీ బల్బ్ కాంతిలో హాలు నిండా కూర్చున్న మొగవాళ్లలో అన్నయ్యా, నాన్నగారూ కన్పించారు. ప్రక్కనే ఉన్న చిన్న గదిలో ఎవరో ఆడవాళ్లు కూర్చు ఉండటం చూసిన వసంత వెనక్కు పరిగెత్తుకుని కొచ్చి పెరట్లోనే కూర్చుండిపోయింది.

"అమ్మో! అంత మంది కొత్త వాళ్ల మధ్యలో తనెళ్లి ఎల్లా కూర్చుంటుంది? తనకి భయం కాదూ?"

గుండెలు చేత్తో పట్టుకుంది.

"అమ్మా! నాన్నగారు త్వరగా తీసుకురమ్మంటున్నారు. వసంతని." అన్నయ్య కంఠం వంటింటి దగ్గర గొణగటం వింది వసంత.

"అయ్యో యింకా వెళ్లలేదుటే వసూ!

ఏం పిల్లవే. నడూ తల్లీ. వాళ్లంతా నీకోసం చూస్తున్నారు."

"నాకు భయంగా ఉందే అమ్మా! నేను రాను." రెక్క పుచ్చుకు లేవదీస్తున్న అమ్మతో దీనంగా అంది వసు.

"భయం లేదు తల్లీ! నేను ఉంటాగా నీతోకూడా. బామ్మ, నాన్న, అన్నయ్యా అంతా అక్కడే ఉన్నారు. విశాలని కూడా రమ్మని కబురు చేశా. పద్మా, అదీ కలిసి వస్తూ ఉంటారీపాటికి. చక్కగా ధైర్యంగా కూచుని వాళ్లేమైనా అడుగుతే జవాబు చెప్పాలి, సిగ్గుపడకుండా. తెలిసిందా? అతనసలే గొప్ప చదువు చదువుకున్నవాడు. చిన్నవాడైనా! నీ అదృష్టం ఎలా ఉంటుందో మరి. పాటపాడమంటే మొండికెయ్యకుండా పాడాలి సుమా." హాల్లో చాప మీద కూర్చునే దాకా అమ్మ వసంత చెవిలో నూరి పోస్తూనే ఉంది.

"తలెత్తి చూడవే వసూ! నీ ఎదురుగా కుర్చీలో కూర్చున్న అబ్బాయే పెళ్లికొడుకు. ఎంత బావున్నాడో!"

చెవిలో గొణిగింది విశాల ఎప్పుడొచ్చిందో.

"ఉష్......పో అవతలకి." అంటూనే తలెత్తి ఒక్క క్షణం అతనితో కళ్లు కలిపి ఛుటుక్కుని తలదించేసుకుంది వసంత.

"అమ్మో......అతనలా తనవైపే చూస్తుంటే గుండె దడదడలాడుతోంది తనకి."

"నీపేరేమిటి తల్లీ?" పెళ్లికొడుకు ప్రక్కను్న ముసలాయన ప్రశ్నకు జవాబిచ్చింది వసంత.

తల ఒంచుకోవటంలో వసంత చెవులకున్న పొళ్ల జూకాలు తళుక్కున మెరిశాయి.

"ఒక్క పాట పాడతావా అమ్మా!"

చిన్న గదిలో కూర్చున్న అతిథుల్లోంచి ఓ పెద్ద ముత్తైదువ లాలనగా అడిగింది.

"చక్కగా పాడాలి వసంతా. సిగ్గుపడకు."

అమ్మ, చెవి దగ్గర సన్నగా చెప్పింది.

"ప్రక్కనా......నిలబడీ......" త్యాగరాజ కృతి అందుకుంది వసంత. పాట మొదలెట్టగానే సన్నగా ఒణికిన కంఠం గొంతు సారించి పాడినకొద్దీ తేనె వాకలా ప్రవహించి, జాజి మొగ్గల సౌరభంలా గదినంతటినీ నింపుకుంది.

"చాలా చక్కగా పాడావు తల్లీ...... ఇంక చాలమ్మా. లోపలకు వెళ్లచ్చు నువ్వు."

ముసిలాయన వైపు కృతజ్ఞతగా చూసి లేచి నుంచున్న వసంత ఆ అబ్బాయి వైపు ఒక్కసారి ఓరగా కనుకుల్లోంచి చూడకుండా ఉండలేక పోయింది. "ఆ పెళ్లి కొడుకు నిన్నే చూస్తూ కూర్చున్నాడే. ఆడపిల్లలంటే మొహం వాచినట్టు." అంది విశాల లోపలకు వచ్చిన వసంతతో.

"ఏం కాదు. చాలా మంచి వాడులా కన్పించాడే నాకు. నిజానికి యిలాంటి పెళ్లిచూపులు, పరీక్షలూ నేను ఆహ్వానించుకుంటాను." వసంత కంటే రెండేళ్లే పెద్దయినప్పటికీ ఆరిందాలా అంది పద్మ.

"వసంత పాడుతున్నప్పుడు మాత్రం ఆ అబ్బాయి ఒళ్ళంతా చెవులుచేసుకుని విన్నాడే పద్మా.

"నిజానికి ఆ అబ్బాయి తనకి చాలా మంచి వాడుగా అందంగా కనిపించాడు. ఏమో! తనకేం తెలుసు! అమ్మా నాన్నగారూ ఎలా చేస్తే అలా వినటం తనవంతు." అనుకుంది.

"పెళ్లిచూపుల అధ్యాయం ఆ విధంగా ముగిసి మధుర స్మృతిగా మిగిలిందిప్పుడు తనకి."

పెళ్ళవటం, అమ్మతో దెబ్బలాడి పట్టుదలగా తను స్కూల్ ఫైనల్ పూర్తిచేయటం, ఆనందరావు కలిసి హైదరాబాదు వెళ్ళిపోవటం, అన్నీ త్వర త్వరగా జరిగిపోయినట్లు అనిపిస్తోందిప్పుడు

ఆలోచనల్లో మునిగి తేలుతూ ఉండగనే విశాలా వాళ్ల యిల్లు వచ్చేసింది.

మెట్లెక్కుతున్న వసంతకు విశాల గొంతు హెచ్చు స్థాయిలో వినిపిస్తోంది లోపల్నించి

"అదుగో వసంత వచ్చింది. చూడమ్మా వసూ! నువ్వయినా చెప్పుదీనికి. వాళ్ళొచ్చే వేళయిందా, ఆ బట్టలు మార్చుకుని మొన్న కొన్న పట్టుచీర కట్టుకోవే తల్లీ అని ఇందాకట్నించీ మొత్తుకుంటుంటే, నా కక్కర్లేదు పొమ్మంటోంది. ఆ వాయిలు చీరతో అల్లాగే ఉంటుందట." విశాల అమ్మగారు వసంతతో మొరపెట్టుకుంది.

"అదికాదే వసూ! నేను చెప్పేది కూడా విను ఈ ఈ పెళ్ళి చూపుల తంతు తల్చుకుంటేనే ఒళ్లు మండిపోతోంది నాకు. ఎవడో ముక్కూ మొహం తెలియని కొండ ముచ్చయినా సరే "పెళ్లి కొడుకును" అని రాగానే, ఆయనగారి ఎదట, పట్టు వస్త్రాలు ధరించి, ఏడువారాల నగలూ దిగేసుకుని, పుత్తడి బొమ్మలా వెళ్లి కూర్చోమంటుంది అమ్మ.

"ఇక ఆ పెళ్లి కొడుకు తాలూకు యివన్మందీ



మీ యిరవైరీళ్ళ చిత్రాన్ని పరిశీలించాం! "సెన్సార్ కట్" పోగా మిగిలిన చిత్రం ఇది! విడుదల చేసుకోండి!!

పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వ్రేళ్లపాటుకుపోయి పాదము నేలపై బెట్టలేక రాళ్ళు తగిలిన త్రుళ్లిపడు వారు పైపూతగా వాడిన వ్రేళ్లతోసహా మాయంచేయు గల సంజీవి. వెల పోస్టు ఖర్చులతో రు. 4—25న.పై.

కొక్కోకము చిత్రపటములు గలది.	రు. 1—50
దాంపత్య రహస్యములు ...	రు. 3—00
తెలుగు హిందీ స్వయంశిక్ష	రు. 4—50

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో

3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు—1.

డాక్టర్ వృత్తి చేయండి



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి.

Indian Homoeopathic College,
(APW), JULLUNDUR CITY

మీ దగ్గు త్వరగా పోవును

ఛాతీ మరియు గొంతుగ నొప్పికి

పెప్స్ను

మీరు తీసుకోండి

పెప్స్ను చప్పరించి, నొప్పిని నివారించే చర్యను జరుపునట్టి అందరి శమనకరమైన ఆవిరులను పొందండి అవి గొంతుగ నొప్పి, బ్రోంకైటిస్ దగ్గు మరియు జలుబును గలిగించే క్రిములను చంపుటకు సహాయపడును పెప్స్ త్వరగా నివారణను గలిగించును

ఇందులో హానికరమైన ఔషధులు లేవు. పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును

బ్రోంకైటిస్, గొంతుగ నొప్పి, పడిశెము, అధిక కఫము, జలుబులు మరియు దగ్గులను త్వరగానివారించును.

మంచుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నది.

వి జి ఫుల్ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

మద్రాసు స్టేటుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్. మోరి & సం, మద్రాసు—1.

పెళ్లిచూపులు

నఖ శిఖ, పర్యంతం పరీక్ష చేసినా సరే నేను మాత్రం బొమ్మలా అలాగే మెదలకుండా వూరుకోవాలి. వాళ్ల యక్ష ప్రశ్నలన్నిటికీ పోసిగ్గా, చిరునవ్వుతో జవాబివ్వాలి. ఇదీ అమ్మగారి ఆజ్ఞ"

విశాల మాటలకు పకా పకా నవ్వింది వసంత.

"యిదీ...వరస. కొండ ముచ్చులట అలాంటి అనాకారి పెళ్లి కొడుకులు ఎవరొచ్చారో చెప్పమను అసలు? చూడవచ్చిన నలుగురూ నవ మన్మధుల్లాంటి పిల్లలమ్మా వసంతా దాని మాటలు నమ్మకు వాళ్లకీ, మనకీ కట్న కానుకల్లోను ఇతర విషయాల్లోనూ కుదర్లేదు గానీ, కుర్రాళ్ళ రూప సులే మనకే అదృష్టం లేదంతే"

తల్లిమాటలకు ఖస్సుమని లేచింది విశాల.

"మరే......నవ మన్మధుల్లాంటి వాళ్లే, చూపు లగుర్రాలు. ఎందుకూ......? సంస్కారం లేకపోయాక. యింతోటి పెళ్లి కొడుకులూ అవక పోయినంత మాత్రాన అదృష్టానికికేం లోపం లేదులే...."

"తప్పు విశాలా అల్లా మీ అమ్మగారిమీద విరుచుకు పడితే ఆవిడేం చేస్తారు చెప్పు. నీకోసమే కదా ఆవిడ బాధంతా"

నచ్చ చెప్పబోయింది. వసంత

"నీకు తెలియదు వసంతా తెలిసీ తెలియని చిన్నతనంలో నీకు పెళ్లయిపోయింది. అదృష్టవంతురాలివి. ఈ బాధ నీకు అర్థం కాదు. పెద్ద చదువులు చదివిన వాళ్లే నలుగురు పెళ్లి కొడుకులు. ఏం లాభం? సంస్కారం లేకపోయాక. వాళ్ల ప్రవర్తన నాకెంత కష్టం కలిగించిందంటావ్? పెళ్ళంటే విరక్తి కలిగిందనుకో. అమ్మ బాధ పడుతుందనిగాని, పద్మలాగా "ఈ న్యూసెన్సు నేను భరించలేనని" చెప్పాలనిపిస్తోంది"

"మొదటిసారి చూడటానికి వచ్చిన వరుడు ఆఫీసరు హోదాలో ఉన్నాడుట. అతనితో మేనత్తా, ఆమె భర్తా వచ్చారు. ఇక చూసుకో ... వాళ్ల ప్రశ్నల పరంపర........... ...

"ఏం చదువుతున్నావమ్మా...... ?" మేనమామ ప్రశ్న

"బి. ఎస్. సి పాసయ్యానండి." నా జవాబు.

"మా అబ్బాయికి హిందుస్థానీ గాత్ర సంగీతం అంటే ఇష్టం. నీకు అసలు పాటలు వచ్చా? మీటింగులకూ, డిన్నర్లకూ వెడుతూ ఉంటాడు ఇంగ్లీషు మాట్లాడటం బాగా వచ్చా?" ఆ మేనత్తకు ఎలా జవాబివ్వాలో తెలియక తల వంచుకు కూర్చున్నాను

"మావాడికి, అన్ని పన్లూ చేతయి చెలాకీగా ఉండే పిల్లంటె ఇష్టం. నీకు కుట్లూ, వంటా అవి చేతనవునా ?"

ఈవిధంగా సాగింది వాళ్ల ప్రశ్నల పరంపర. ఇష్టాలన్నీ వాళ్ల అబ్బాయి పొత్తే అయినట్టు.

వాళ్ళు చూసి వెళ్ళిన నాలుగోనాడు ఉత్తరం వచ్చింది మొదటికి నేను అతిగా సిగ్గు పడుతున్నట్టు కనిపించానుట. "ఇలాంటి అమ్మాయితో నాకు కుదరదు నేను సొసైటీలో 'మూవ్' అవాల్సినవాణ్ణి" అంటూ వ్రాశాడు

"ఇక .. తర్వాత వచ్చిన వాళ్ల పరీక్షలు చూడు, **ఒకావిడ జడ సొంతమా కాదా అని లాగిచూసింది.** యింకోకావిడ, కాలివేళ్ళు, చేతి గోళ్ళు కూడా సరిగ్గా ఉన్నాయో లేదో పరీక్షించింది. ఒకరు నడుపమంటే ఇంకోరు పొడుగు సరిపోతానో లేదో కొల్చుకున్నారు. ఈ పరీక్షంతా కుర్చీలో కూర్చున్న పెళ్ళికొడుకు గుడ్లప్పగించి చూస్తూ ఉండగనే. ఇవన్నీ పరీక్షించి "పిల్ల నచ్చలేదు. మరీ మొగరాయుడిలా సమాధానాలు చెప్తుంది. ఆడపిల్లలకు సిగ్గే అందం. అని అన్నారుట. అసలు విషయం......వాళ్లకి సరిపడనంత కట్న కానుకలు యివ్వలేకపోవటం మూలాన్ని అని తర్వాత తెలిసింది.

యిక........రీసెంటుగా వచ్చిన 'అప్టుడేట్' పెళ్లి కొడుకు సంగతి చెప్తా విను అతను ఒక్కడే వస్తాడనీ, పెళ్లి కూతురితో డైరెక్టుగానే మాట్లాడుతాడనీ మధ్యవర్తి ముందుగానే తెలియజేశారు.

అనుకున్న రోజుకి ఆయనగారు వేంచేశారు. కాఫీ, టిఫిన్ ట్రేలో పెట్టి, తీసుకెళ్లి యిమ్మంది అమ్మ. పట్టుకు వెళ్లి ఆయనగారి ముందు టీపాయ్ మీద ఉంచాను ప్రక్కనే సోఫాలో కూర్చుని తీసుకోమన్నాను.

అతను టిఫిన్ చేస్తూ..........

"బియస్.సి లో మీ గ్రూప్? మిస్ ......"

"విశాల"

"వి .... సి.....విశాల! బ్యూటిఫుల్ నేమ్."

అతని సంభాషణంతా యింగ్లీష్లో నడిపించాడు.

"మీ అభిరుచులేమిటి? విలేజస్లోని, నేచురల్ బ్యూటీని లైక్ చేస్తారా? సిటీస్ యిష్టమా? యిన్స్ట్రుమెంట్ ఏదైనా నేర్చుకున్నారా ? మీలాగా లేడీస్ అందంగా అలంకరించుకోవటం చాలా యిష్టం నాకు.

మీ వేళ్ళు సన్నగా, పొడుగ్గా అందంగానున్నాయి. ఆ వేళ్ళతో చిత్రలేఖనం చేస్తే ఎంత అందంగా వస్తాయో ఆ చిత్రాలు............!

అన్నట్టు.....మీకు ఆర్టులో ప్రవేశం ఉందా ?"

అతని చూపులు సూదుల్లా గుచ్చుకుంటుంటే అవమానంతో కుంచించుకుపోతూకూడా సహించి. కూర్చున్న దానివి, అతనిధోరణి సహించలేక ఘుబుక్కున లేచి ఇంట్లోకి వెళ్లిపోయాను.

ఆ తర్వాత అలాంటి మర్యాదలేని పెళ్లి కొడుకుని తెచ్చినందుకు మధ్యవర్తితో పేచీ పడిందట అమ్మ.

యిక యిప్పుడు చెప్పు నేను విసుక్కున్నానంటేనూ, పెళ్లిచూపులంటే అసహ్యం వేసిందంటేనూ కారణం ఉందా లేదా?

సిగ్గుపడితే తప్పు. సిగ్గుపడకపోతే తప్పు. జన్మలో యిలాంటి పరీక్ష ఆడపిల్లలకు ఒద్దు బాబోయ్! అనిపించింది. అమ్మకి నా పెళ్లి చేయాలనే తాపత్రయం తప్ప, అవమానంతో నేనెంత కుంచించుకుపోతున్నానో అర్థం కావటం లేదు."

దీర్ఘంగా నిట్టూర్చుస్తూ అంది విశాల

విశాల పెద్ద పెద్ద కళ్లల్లో, మెరిసిన కన్నీళ్ళు చూసిక వాసంత మనసు గిల గిల్లాడింది. నవ్వుతూ, ఆడుతూ పాడుతూ ఉండే విశాల మొహంలో విషాదన్ని చూడలేను" అనుకుంది

"పోనీండి పిన్నిగారూ. ఇప్పుడు విశాలకేం లోటు ఆ సాదాబట్టల్లోనే అందంగా ఉంది అని"

ఎర్ర గలాబి రంగు వుల్వాయిల్ చీర, తెల్లని 'బాస్' 'బ్లౌజులో' నిరాభరణ సుందరిలా, అజంతా

శిల్పంలా ఉన్న విశాలను చూస్తూ సంతృప్తిగా అది వసంత.

సాయంకాలం 6 గంటలయింది. అనుకున్నట్టుగా పెళ్లివారెవరూ రాలేదు.

రకరకాల ఆలోచనలు చుట్టు ముట్టుతూ ఉండగా మెల్లిగా యింటికి జేరింది వసంత విశాల దగ్గర సెలవు తీసుకుని.

"పెళ్లి, స్త్రీ పురుషుల జీవితాల్లో ముఖ్యమయిన ఘట్టం. అయితే ఈ పెళ్లిచూపుల ఘట్టం మాత్రం కేవలం విషమ పరీక్ష అనిపిస్తుంది. తనకి మటుకు విపరీతమైన ప్రశ్నలతో వేధించటం, సంతలో కొనుక్కుకొనుక్కునే పశువును పరిశీలించినట్లు పరీక్షించడం ఎంత అమానంగా అనిపిస్తుంది. ఆ ఒక్క గంటలో ఒకర్ని గురించి యింకొరు ఏం తెలుసుకో గలుగుతారు.?! మనుష్యుల తీరులు తెలుస్తాయి అంత వరకూ. అంతే పూర్వం రోజుల్లో పెద్దలే సాంప్రదాయం అయిన కుటుంబం అయితే చాలు చేశేసే వారుట పెళ్ళిళ్ళు. తన పెళ్లి అటుఆధునికం కాకుండా, ఇటు పురాతన పద్ధతి కాకుండా అయింది. తనమనసులో 'మరువరాని మధుర స్మృతిగానేమిగిలింది. ఆనందరావు తనఆరాధ్యదైవం.

* * *

"వారెలా ఉన్నారో!........"

రైలు హైద్రాబాదు వైపు పరుగులు పెడుతోంది. వసంత ఊహలు రైలు తో పోటీ పడుతున్నాయి. "అమ్మనీ, నాన్నగారినీ పుట్టిన వూరినీ వదిలేస్తున్న ప్రతిసారీ తనకి దిగులుగానే ఉంటుందెందుకనో!

స్టేషన్లో రైలు కదిలేవరకూ నవ్విస్తూ కబుర్లు చెప్తూ వీడ్కోలిచ్చిన విశాల కళ్లముందు మెదిలింది.

"పిచ్చిపిల్ల! ఆఖరికి అది కోరుకున్న వరుడు లభించాడు దానికి. ఆ రోజు పెళ్లి చూపుల కొస్తున్నా వన్న భాస్కరం కాలేజీలో దాని సీనియర్‌ట. ఆ రోజుల్లోనే విశాల చిలిపితనం, సంస్కారం అతన్ని ముగ్ధుణ్ణి చేశేవట. "విశాల లాంటి అమ్మాయిని చేసుకోవాలనుకున్న తన కోరికని విశాలే తీరుస్తుందనుకోలేదని, విశాలకి యిష్టమయినట్లయితే తనకేలాంటి అభ్యంతరం లేదని" తెలియజేశాడుట చూసి వెళ్లి.

"తప్పక రావాలే వసూ! చెప్తున్నా. పద్మకు కూడా రాస్తున్నా. మీరిద్దరూ లేని నా పెళ్లి వెల వెల పోతుంది. ఆనందరావుగారి పర్మిషన్ తీసుకుని వారం రోజులు ముందుకే రాకపోవాలి చెప్తా!" ప్రామిస్ చేయించుకుంది విశాల.

"విశాల పెళ్లికూడా ఐపోతోంది యిక పద్మ మిగిలింది. దానిదంతా అదొక తరహా."

క్రిందటి వేసవి సెలవుల్లో వసంతని చూడటానికి వచ్చిన పద్మ కళ్లముందు మెదిలింది.

"వసూ! నువ్వు చాలా అదృష్టవంతురాలివే. మీ ఇద్దర్నీ చూస్తుంటే, హఠాత్తుగా జీవితంలో కలుసుకున్న మీలో యింత అనురాగం ఎలా కలిగిందా అనిపిస్తోంది. కానీ......నేనలా చేసుకోలేను. నాకు కాబోయే జీవిత భాగస్వామిని బాగా అర్ధం చేసుకోగలిగితే అతనితో నేను సుఖ పడగలను. వివాహం గురించి నాకు కొన్ని ప్రత్యేకమైన అభిప్రాయాలు ఉన్నాయి." అంది పద్మ. విశ్పలత, పెట్టుదల చక్రాలాంటి కళ్లల్లో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి.

"నీ పిచ్చిగాని, మనం వేసే ప్రతి అడుగూ చాలా జాగ్రత్తగా వేస్తున్నాం అనుకుంటాం పద్మా. కాని ఆ అడుగు అడుసులో కూడా పడుతూ ఉంటుంది అప్పుడప్పుడు. ఎంతో ఆలోచించి అర్ధం చేసుకున్న వాళ్ళు మాత్రం ఎంత మంది సుఖపడుతున్నారో చెప్పు? సంసారం స్వర్గంగా చేసుకోవటం మనచేతిలో వున్నప్పుడు అవతలి వ్యక్తి ఎలాంటి వాడయినా ఫరవా ఉదని నా ఉద్దేశ్యం. మనకు కావలసింది కొంచెం ఓర్మి. అంతే."

తెల్లటి మెడమీద నుంచి జారుతున్న జుట్టును సరిచేస్తూ అంది వసంత.

"ఊహుం...నేను ఏకీభవించలేను వసూ నీలో! నన్ను చేసుకునేవాడు నా అభిప్రాయాన్ని, నా వ్యక్తిత్వాన్నీ గౌరవించగలగాలి. మా యిద్దరి మధ్యా అభిప్రాయభేదాలూ, అనుమానాలూ రాకూడదు." చూపుల్ని క్రిందికి వాల్చుకుంటూ అంది పద్మ.

వసంత, నవ్వి వూరుకుంది.

"రైలు ఆగింది! వూహాలోకం నుంచి దిగి వస్తావా లేదా?" నవ్వుతూ ఆప్యాయంగా చూస్తున్న ఆనందరావునీ, తనకి తెలియకుండానే వచ్చిన నాంపల్లి స్టేషన్‌నీ వింతగా చూసి చిరునవ్వుతో దిగింది వసంత.

* * *

టెన్నిస్ బేట్ తిప్పుకుంటూ క్లబ్బుకు వెడుతున్న ఆనందరావుని గేటుదాటేదాకా చూస్తూ నిల్చుండిపోయిన వసంతకు పద్మ దగ్గర్నించి వచ్చిన ఉత్తరం జ్ఞాపక వచ్చింది.

"వారు ఉన్నంతసేపూ తనకి యింకేం జ్ఞాపకం రానివ్వరు. పసిపాపలా కూడా తిరుగుతారు." చిరునవ్వు పెదవుల మీద చిందుతూ ఉండగా కవరు విప్పింది వసంత.

కుశల ప్రశ్నలూ, యూనివర్సిటీ విశేషాలు అయ్యాక, ఇలా చదువుకుంది పద్మ ఉత్తరాన్ని.

"పెళ్లిని గురించి ఇంత తీవ్రంగా ఆలోచించలేదెప్పుడూ నేను. ఈ మధ్య శేఖర్‌తో పరిచయం చాలా దూరం తీసుకెళ్ళింది నన్ను. అతనెవరో నీకు జ్ఞాపకం ఉన్నాడనుకుంటా. సెలవుల్లో మన వూరు డాక్టరుగారింటికి వస్తూ ఉండే వాడు. వాళ్ళ మేనల్లుడు. అతనే. ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజిలో 'రీడర్'గా ఉంటున్నారు. మా యిద్దరి పరిచయం ప్రేమగా మారి అప్పుడే ఒక కేలండరు మారింది. ఇంత ఆలస్యంగా చెప్తునందుకు నన్ను తిట్టుకుంటున్నావ్ కదూ? ఒక నిర్ణయానికి వస్తేగాని చెప్ప కూడదనుకున్నాను. మా 'మేరేజ్' 'డేట్' 'ఫిక్స్' అవగానే వ్రాస్తాను. మీ శ్రీ వారితో సహా రావాలి సుమా? విశాలక్కూడా వ్రాస్తున్నా.

'మేరేజస్, ఆర్ మేడ్, యిన్, హెవెన్' అంటారు. అదే నిజమయితే ఆ హెవెన్ యీ భూతలమే అని నా ఉద్దేశ్యం.

శేఖర్ నా స్వప్నాల నిధి అని వ్రాయటానికి గర్విస్తున్నానే వసూ! ఈ సంవత్సరం అంతా అతన్ని అర్ధం చేసుకోవటానికి చేసిన నా ప్రయత్నంలో నెగ్గాననే అనుకుంటున్నాను. శేఖర్ నా జీవితంతో అపశృతి పలికించడనే నా నమ్మకం ఉంటాను మరి..

* * *

పద్మ.

ఆ రాత్రి వసంత తన డైరీలో ఇలా వ్రాసుకుంది. "ముగ్గురు కన్నెలు. అనుభవాలూ, అభిప్రాయాలూ ఏకీభవించకపోయినా ముగ్గురి గమ్యం ఒకటే అయింది.

ఈ మాత్రం అదృష్టం చాలు స్త్రీకి. ఆప్యాయంగా దగ్గరకు, తీసుకున్న భర్త చేతుల్లో ఒదిగిపోవటంకన్న స్త్రీ యింకేం కోరుకుంటుంది!?" ★



"పెళ్లి చేసుకొని ఇల్లు చూసుకొని చల్లగ..."